# KCP SIDDHARTHA ADARSH RESIDENTIAL PUBLIC SCHOOL

Kanuru, Vijayawada – 520 007

**FORMATIVE ASSESSMENT – II (PAPER PEN TEST) 2014–15**

Class : V | Marks : 30

Sub : Telugu | Time : 1 Hr.

---

**I. ఈ క్రింది అపరిచిత గద్యమును చదివి, ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాయండి.**

రవీంద్రుడు మహాకవి, గొప్ప నాటక కర్త, నవలా రచయిత. 'విశ్వకవి'గా పేరు పొందాడు. భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మనదేశంలో ఆధునిక కాలాన్ని గాంధీ - రవీంధ్రుల యుగమని పేర్కొన్నారు. వీరి స్వస్థలం కలకత్తా, బెంగాలీ బ్రాహ్మణ కుటుంబానికి చెందినవాడు. రవీంద్రనాధ్ ఠాగూర్ 1861వ సంవత్సరంలో మే 7వ తేదీన జన్మించారు. తండ్రి పేరు మహర్షి దేవేంద్రనాధ్ ఠాగూర్, తల్లి పేరు శారదాదేవి. రవీంద్రుని బాల్యం చాలా చోద్యంగా గడిచింది. అప్పటికి కలకత్తా నగరంలో బస్సులు, కార్లు లేవు. శ్రీమంతులు పల్లకీలల్లో, గుర్రపు బండ్లలో తిరిగేవారు. రవి బాల్యంలో 'చాక్లెట్లు' ఎరుగడు. ఇంట్లో ఆముదపు దీపాలుండేవి. పసితనం నుండి రవికి ప్రకృతి అంటే చాలా ఇష్టం. కథలంటే చెవికోసుకునేవాడు.

**ప్రశ్నలు:** **5 × 1 = 5మా**

1. ఈ గద్యం ఎవరి గురించి చెబుతున్నది?
2. మొదటి భారతప్రధాని ఎవరు?
3. ఎవరు పల్లకీలలో, గుర్రపు బండ్లలో తిరిగేవారు?
4. ఆయన ఏమంటే చెవికోసుకునేవాడు?
5. ఆయన ఏ సంవత్సరంలో జన్మించారు?

**II.** నీ సోదరి వివాహము కోసం రెండురోజులు సెలవు కోరుతూ తరగతి ఉపాధ్యాయులకు సెలవు పత్రం వ్రాయండి. **1 × 5 = 5మా**

**III. ఈ క్రింది పదాలకు అర్థాలు వ్రాయండి.** **2 × ½ = 1మా**

1. భ్రమరం =
2. అష్టాదశ =

**IV. ఈ క్రింది పదాలకు వ్యతిరేక పదాన్ని వ్రాయండి.** **2 × ½ = 1మా**

1. నిశ్శబ్దం ×
2. ఆశ ×

**V. ఈ క్రింది సామెతకు అర్థం వ్రాయండి.** **1 × 1 = 1మా**

"అంబలి తాగేవాడికి మీసాలెత్తేవాడొకడు".

**VI. ఈ క్రింది జాతీయానికి అర్థం వ్రాసి, సొంత వాక్యం వ్రాయండి.** **1మా**

'ఉడుతా భక్తి'

**VII. ఈ క్రింది వాక్యాన్ని విడదీసి, రెండు వాక్యాలుగా వ్రాయండి.** **1 × 1 = 1మా**

1. నేను వరంగల్ వెళ్ళి, వేయిస్తంభాలగుడి చూశాను.

**VIII. ఈ క్రింది ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబులు వ్రాయండి.** **5 × 1 = 5మా**

1. పిల్లలు ఎవరితో చెలిమి చేస్తున్నారు?
2. గోపీకి డప్పు ఎవరిచ్చారు?
3. దక్షారామం ఏ జిల్లాలో ఉంది?
4. వేములవాడ, కొండగట్టు వంటి పుణ్యక్షేత్రాలు ఎక్కడ ఉన్నాయి?
5. శిబి చేసిన త్యాగం ఏమిటి?

**IX. ఈ క్రింది ప్రశ్నలకు రెండు లేదా మూడు వాక్యాలలో జవాబులు వ్రాయండి.** **2 × 2 = 4మా**

1. అవ్వ గోపీతో ఏమన్నది?
2. పంచారామాల గురించి వ్రాయండి?

**X. ఈ క్రింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు వ్రాయండి.** **2 × 3 = 6మా**

1. తోట అందం ఎలా ఉంది?
2. ‘‘ఊరేగింపు ఎందుకు ఆగిపోయింది? - అని ఎవరు ఎవరితో అన్నారు? వివరించండి.

-:0:-